ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 220 | శుక్రవారం 15 మే 2026 | పేజీలు -6 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

అమాత్యా...! రాజభోగాలు మీకు... మాకేమో...

పొదుపు పాఠాలా..!

కాన్వాయ్ కార్ల సంఖ్య తగ్గిస్తే పొదుపు చేసినట్టా సామీ..!

బాబ్‌జాన్, సీనియర్ జర్నలిస్ట్..

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం పొదుపు చర్యలపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని, బంగారం కొనుగోళ్లు నియంత్రించాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెంచాలని సూచించారు. అయితే ఈ సూచనలు ప్రజలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పదన్న సంకేతాలు రావడంతో సామాన్య ప్రజల్లో ఆందోళన నెలకొంది. పొదుపు పేరుతో అధికార పార్టీలు కాన్వాయ్‌లలో కార్ల సంఖ్య తగ్గించడం మాత్రమే చేస్తున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధుల విలాసవంతమైన జీవనశైలి, భారీ జీత, భత్యాలు, ఉచిత బంగళాలు, ప్రత్యేక సౌకర్యాలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సీఎంలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రజలకు మాత్రం పొదుపు పాఠాలు చెప్పడం ఎంతవరకు సమంజసం.. దేశం ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ఉన్నప్పుడు పాలకులే ముందుగా త్యాగాలు చేయాలి కదా..! బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీత, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగుతూ ఉండటం సామాన్య కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా కుటుంబాల నెలవారీ ఖర్చులు భారీగా పెరిగాయి. మరోవైపు నిరుద్యోగం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణత, గ్రామీణ ఉపాధి హామీ నిధుల కోతలతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోంది. ఇలాంటి సమయంలో పెట్రో ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి అన్ని వస్తువుల ధరలపై ప్రభావం పడటం ఖాయం.ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాలంటే ప్రజలపై భారాలు మోపడం కంటే పాలక వర్గాల ఖర్చులను తగ్గించడం అవసరం కాదా. పిఎంలు, సీఎంలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు విదేశీ పర్యటనలు, హెలికాప్టర్ ప్రయాణాలు, విలాస కార్యక్రమాలకు దూరంగా ఉండాలి.ప్రజలు త్యాగాలు చేస్తుంటే పాలకులు కూడా తమ జీతాలు, సౌకర్యాల్లో కోత విధించుకుని ఆదర్శంగా నిలిచి మళ్లీ ప్రజలకు నీతులు చెబితే బాగుంటుంది అమాత్యా..!

సైకిలెక్కండి

- పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ ...
- వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన..
- వర్క్‌ఫ్రమ్‌పైనా చర్చ..
- మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రండి..
- విదేశీ పర్యటనలూ వాయిదా ..
- ప్రజా రవాణా వినియోగంపై మంత్రులకు సూచనలు..
- ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయం..

అమరావతి (తెలుగోడు), మే 14 :

మంత్రులు, ఎమ్మెల్యేలు సైకిళ్లకి సచివాలయానికి రావాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఆయన అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడు కోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసర మని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామ ని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపు నిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, 2లో

చంద్రబాబు బాటలో

రాష్ట్ర మంత్రులు

కాన్వాయ్‌లో కార్లు తగ్గించుకున్న అమాత్యులు



అమరావతి (తెలుగోడు), మే 14 :

అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన పొదుపు సూత్రాలను ఏపీ మంత్రులు పాటిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తరహాలోనే మంత్రులు కాన్వాయ్‌ను కుదించుకుంటున్నారు. గురువారం ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 2లో

జిన్‌పింగ్‌పై

ట్రంప్ ప్రశంసలు

- తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు..
- ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్..

బీజింగ్ (తెలుగోడు), మే 14 :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురు వారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ 2లో

లక్షకోట్ల డిఫెన్స్ ప్రాజెక్టుకు నేడు

శంకుస్థాపన

నేడు హాజరు కానున్న సిఎం, కేంద్ర రక్షణ మంత్రి

భారీ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు..

ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి (తెలుగోడు), మే 14 :

సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రూ.1 లక్ష కోట్ల వ్యయంతో దేశ రక్షణ రంగానికి సంబంధించిన యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు కానుండటం ఆంధ్రప్రదేశ్‌కే గర్వకారణమని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా పుట్టపర్తి 2లో

ఆక్వా ఫీడ్‌పై పెంచిన ధరలు

తగ్గించాలి

- ఆక్వా రైతులను కూటమి ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసింది..
- కంపెనీలకు ప్రభుత్వ అండ .. అందుకే ఫీడ్ ధరలు ఆకాశానికి
- రైతుల రక్షణ కోసం తీసుకొచ్చిన వ్యవస్థను నిర్వీర్యం ..
- అవసరమైతే రైతులతో కలిసి ఉద్యమాలకు దిగుతామని జగన్ హెచ్చరిక...

తాడేపల్లి (తెలుగోడు), మే 14 :

ఆక్వా ఫీడ్ ధరల పెంపుపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ధరలను పూర్తిగా ఉపసంహరించకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తాత్కాలికంగా ధరల పెంపును నిలిపివేశామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు.ఆక్వా రైతులకు తమ ప్రభుత్వం అండగా నిలిచిందని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. రైతుల రక్షణ కోసం తమ హయాంలో ప్రత్యేక నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఆ వ్యవస్థను ఉద్దేశపూర్వకంగానే బలహీనపరిచారని ఆరోపించారు.ఫీడ్ కంపెనీలు ప్రభుత్వ అనుమతి లేకుండా ధరలు పెంచడం సాధ్యం కాదని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న కంపెనీలకే ఈ ప్రయోజనం కల్పిస్తున్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం ప్రభుత్వం కంపెనీలతో కుమ్మక్కైందని విమర్శించారు. ఆక్వా ఉత్పత్తుల ధరలు పడిపోయిన సమయంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పుడు ఫీడ్ ధరలు పెరిగినా ప్రభుత్వం మౌనం పాటించడం రైతులకు తీవ్రమైన అన్యాయమని చెప్పారు. వెంటనే ఫీడ్ ధరల పెంపును పూర్తిగా రద్దు చేయాలనీ, రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడతామని చెప్పారు.

అగ్రిగోల్డ్ బాధితులకు

తక్షణ న్యాయం

ముగ్గురు సభ్యులతో కమిటీకి సిఎం ఆమోదం

అమరావతి (తెలుగోడు), మే 14 :

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు 2లో

కేరళ సిఎంగా

సతీశన్

ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్

పదరోజుల కసరత్తు అనంతరం ప్రకటన

తిరువనంతపురం (తెలుగోడు), మే 14 :



కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 2లో

రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే

25 ప్రాజెక్టులకు ఓకే

- 40 అంశాలకు కేబి ఆమోదం..
- ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి..
- వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం....
- హాజరు కాని అధికారులపై సిఎం చంద్రబాబు ఆగ్రహం...

అమరావతి (తెలుగోడు), మే 14 :

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 40కి పైగా అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులతో పాటు ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజ్, బయోగ్యాస్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. శుద్ధ ఇంధన రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా క్యాబినెట్ చర్యలు తీసుకుంది. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రణాళిక కు ఆమోదం తెలిపింది. డేటా సెంటర్లు, ఆటోమొబైల్, సిమెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడుల ఆమోదంపై చర్చించింది. కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్‌లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించింది. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఇకపోతే మంత్రివర్గ సమావేశానికి వివిధ శాఖల కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై సీఎం 2లో

రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు

ఆర్డీటి సేవలు అందాలి

- బత్తలపల్లి ఆసుపత్రిని సందర్శించిన మంత్రి లోకేష్..
- ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులు..
- పేదల సేవలో ఆర్డీటీ పాత్ర ప్రశంసనీయం...
- విదేశీ విరాళాల అనుమతుల పునరుద్ధరణకు ప్రభుత్వ సహకారం..

ఆర్డీటి ఆసుపత్రి వద్ద ప్రెస్‌మీట్‌లో నారా లోకేష్

బత్తలపల్లి (తెలుగోడు), మే 14 :

పేదల సంక్షేమం కోసం అంకితభావంతో సేవలు అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లిలో ఉన్న ఆర్డీటీ ఆసుపత్రిని గురువారం సందర్శించిన ఆయన, సంస్థ అందిస్తున్న వైద్య, విద్యా, సంక్షేమ సేవలను అభినందించారు. సేవా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బత్తలపల్లికి చేరుకున్న మంత్రికి ధర్మవరం నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. నాలుగు రోడ్ల కూడలి నుంచి ఆసుపత్రి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆసుపత్రి పర్యటనలో భాగంగా రోగుల యోగక్షేమాలను 2లో

2లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు ఆమోదం

(మొదటి పేజీ (తరువాయి)

చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన పొదుపుపై మొదటి అజెండాగా చర్చిద్దామని మంగళవారమే సీఎం చెప్పారు. సమావేశంలో అధికారులు లేకపోవడంపై సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను చంద్రబాబు ప్రశ్నించారు. సమాచారం సరిగా ఇవ్వలేదా అని సీఎం ప్రశ్నించగా.. ఇచ్చినట్లు విజయానంద్ సమాధానమిచ్చారు. సమయానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం

(మొదటి పేజీ (తరువాయి)

చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని కొంతమంది కీలక అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

లక్షకోట్ల డిఫెన్స్ ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన

(మొదటి పేజీ (తరువాయి)

ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమం పుట్టపర్తి చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు మారిపోనున్నాయని, వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ భారీ ప్రాజెక్టు సాధ్యమైందని పేర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పుట్టపర్తికి తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు.

కేరళ సిఎంగా సతీశన్

(మొదటి పేజీ (తరువాయి)

స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరాజయాలతో సతమతమవుతుంటే.. రాష్ట్రంలో మాత్రం హస్తం పార్టీ శ్రేణుల్లో ఆయన ఉత్సాహం నింపారని రాజకీయ విమర్శకులే అంగీకరించిన సందర్భాలున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన.. విజయన్‌కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. క్షేత్రస్థాయిలోకి బలంగా చొచ్చుకెళ్లారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నాయకత్వం వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మటుకు సతీశన్ పేరు ఎక్కువగా వినిపించింది. దాంతో ప్రజాభిప్రాయం వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం చివరకు ఆయన్నే సీఎం పదవికి ఎంపిక చేయాల్సివచ్చింది.

జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

(మొదటి పేజీ (తరువాయి)

సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

సచివాలయంలో ఘనంగా

మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్.. సహచర మంత్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన మంత్రి కేశవ్..

మంత్రి పయ్యావుల కేశవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

బెలుగుప్ప (తెలుగోడు), మే 14 : రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సహచర మంత్రివర్గ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శాలువాతో సత్కరించగా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుష్పగుచ్ఛం అందించి మంత్రి పర్యావరణ కేశవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల

మంత్రి పర్యావరణ కేశవ్‌కు ఆప్యాయంగా కేక్ తినిపిస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యశాఖ మంత్రి నారా లోకేష్, సహచర మంత్రులు

మంత్రివర్యులు నారా లోకేష్, సహచర మంత్రుల సమక్షంలో మంత్రి పయ్యావుల కేశవ్ కేక్ కట్ చేయగా, సహచర మంత్రులు మంత్రి కేశవ్ కి ఆప్యాయంగా కేక్ తినిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన ఓ పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు శ్రీమతి. వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, సహచర మంత్రులు మంత్రి పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు మంత్రి పయ్యావుల కేశవ్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తాం

గంజాయి, రౌడీ మూకలపై కఠిన చర్యలు.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల వారీగా పోలీసుల ప్రత్యేక నిఘా.. గంజాయి నిందితులపై హిస్టరీ షీట్లు.... సీసీ కెమెరాలు, ఈ-సాక్ష్య యాప్‌తో నేరాల నియంత్రణ.. హత్య, పోక్సో, అత్యాచార కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు.. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి..

జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె (తెలుగోడు), మే 14 : అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, గంజాయి ముఠాలు, రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే పిడి యాక్టు ప్రయోగించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గురువారం మదనపల్లె జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్పీ.. జిల్లాలోని వివిధ కేసుల పురోగతిని సమీక్షిస్తూ పోలీసు అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలు, వార్డుల స్థాయిలో పోలీసు పర్యటనలు పెంచాలని ఎస్పీ సూచించారు. గతంలో గొడవలకు పాల్పడిన వారు, శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లాలో గంజాయి

జిల్లా స్థాయి నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధికారులు

విక్రయాలు, రవాణాపై రాజీలేని పోరాటం చేయాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులపై కొత్తగా హిస్టరీ షీట్లు ప్రారంభించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొన్న ఎస్పీ, వ్యాపార వర్గాలు, అపార్టుమెంట్ వాసులతో సమన్వయం చేసుకుని ప్రధాన కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. దర్యాప్తులో పారదర్శకత కోసం ఈ-సాక్ష్య యాప్ వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి బాధితులను త్వరగా గుర్తించే చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు. దత్తత కానిస్టేబుళ్లు, మహిళా సంరక్షణ పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, డ్రంకన్ డ్రైవ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హత్య, అత్యాచారం, పోక్సో, ఎస్సీ/ఎస్టీ వేధింపుల కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించిన ఎస్పీ, నిందితులకు శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలు సేకరించాలని ఇన్వెస్టిగేషన్ అధికారులకు సూచించారు. ఎఫ్‌ఎస్‌ఎల్, డీఎన్ఏ నివేదికలను త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి, రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్, మదనపల్లి డీఎస్పీ బి.పావని, జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సైకిల్లెక్కండీ..

(మొదటి పేజీ (తరువాయి)

అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓ-హాఓఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఆర్డీటి సేవలు అందాలి

(మొదటి పేజీ (తరువాయి)

మంత్రి అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల వార్డును సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారికి సంస్థ రూ.3 లక్షల వ్యయంతో ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించిన విషయాన్ని తెలుసుకుని సేవా తత్వాన్ని ప్రశంసించారు.

తదనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విదేశీ విరాళాల నియంత్రణ చట్టానికి సంబంధించిన అనుమతుల పునరుద్ధరణలో సంస్థ ఎదుర్కొన్న సమస్యలను కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పరిష్కరించిందన్నారు. పాదయాత్ర సమయంలో ప్రజల నుంచి ఈ సమస్యపై వినతులు అందాయని, ప్రస్తుతం సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఫాదర్ ఫెర్రర్ కుటుంబం దశాబ్దాలుగా విద్య, వైద్యం, మహిళా సాధికారత, వికలాంగుల సంక్షేమం వంటి రంగాల్లో అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని మంత్రి కొనియాడారు. సేవా సంస్థలు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించాలని, ఇలాంటి వేదికలపై రాజకీయ చర్చలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. విదేశీ విరాళాల అనుమతుల పునరుద్ధరణకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేష్

చంద్రబాబు బాటలో రాష్ట్ర మంత్రులు

(మొదటి పేజీ (తరువాయి)

అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం లేకుండా విందుకు వచ్చారు. అలాగే మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు.. ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. మంత్రి నారాయణ కూడా కాన్వాయ్‌ను కుదించుకున్నారు. గతంలో మంత్రి నారాయణ కారుతో పాటు కాన్వాయ్‌లో మరో నాలుగు వాహనాలు ఉండేవి. ప్రస్తుతం వాహన శ్రేణిలోని రెండు వాహనాలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి మంత్రి నారాయణ కాన్వాయ్ 50 శాతం తగ్గగా.. కేవలం రెండు వాహనాలతోనే సీఎం క్యాంపు ఆఫీసుకు మంత్రి చేరుకున్నారు. సీఎం చంద్రబాబు వాహనశ్రేణిని తొమ్మిది వాహనాల నుంచి నాలుగుకు కుదించారు. సీఎం వాహనాలు 50 శాతం కుదించడంతో ఆయన భద్రత చూసే ఎన్ఎస్‌జీ కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఇకపై ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ.. సీఎం కాన్వాయ్‌లో బస్సులోనే వెనుక వెళ్లనుంది. మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్ సగానికి కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఆర్‌పీఎఫ్ భద్రత ఉండటంతో లోకేశ్ కాన్వాయ్‌లో మొత్తం నాలుగు వాహనాలు ఉండగా... వాహనాలు కుదించడంతో ఇక కాన్వాయ్‌లో రెండు వాహనాలు ఉండనున్నాయి. దీన్ని నేటి నుంచే అమలు చేయాలని నిర్ణయించారు.

21 నుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

డిఆర్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి..

మదనపల్లె (తెలుగోడు), మే 14 : రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 21 నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ రవితో కలిసి పోలీస్, వైద్య, విద్యుత్, ఆరోగ్య, రవాణా, పోస్టల్ వంటి వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై కీలక సూచనలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 41 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడతాయనీ, ఈ నెల 21 నుండి పరీక్షలు ప్రారంభం అవుతాయనీ తెలిపారు. ఉదయం సెషన్: 9.00 నుండి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్: 2.00 నుండి 5.00 వరకు జరుగుతాయని వివరించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 9274 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 5558 మంది వొకేషనల్ 1125 మంది మొత్తం 15957 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని, అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్ష కేంద్రంలో అనుమతించారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750కు తెలియజేయవచ్చునని తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని, పరీక్షలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్‌టిసి బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. పరీక్షా సమయంలో దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తెలిపారు . ప్రతీ కేంద్రం వద్దా సిట్టింగ్ స్క్వాడ్ తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి, డీఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి అనురాధ, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ డిఈఈ శ్రావణి, సర్వ శిక్ష అభియాన్ అధికారిని డిపిఎమ్ఓ రమేష్ బాబు, ఆర్టీసీ డిఎం ఎంవిఆర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ రామాంజనేయులు, పోస్టల్ అధికారి సునంద, విద్యుత్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్తుబాబులకు 'బ్రేక్'..!

రంగంలోకి 'బయో-చెక్' అత్యాధునిక కిట్లు.. డీజీపీ కార్యాలయం నుంచి 700 డ్రగ్ డిటెక్షన్ కిట్లు.. క్షణాల్లో గంజాయి వినియోగాన్ని నిర్ధారించే శాస్త్రీయ పరీక్ష.. జిల్లా కలెక్టర్‌కు ఎస్పీ కృతజ్ఞతలు..

మదనపల్లె (తెలుగోడు), మే 14 : అన్నమయ్య జిల్లాను గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే సంకల్పంతో పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రత్యేక చొరవతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి 500 కిట్లు, డీజీపీ కార్యాలయం నుంచి మరో 200 కిట్లు కలిపి మొత్తం 700 'బయో-చెక్ రాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ టెస్ట్ కిట్లు' అన్నమయ్య జిల్లా పోలీసు శాఖకు అందాయి. ఈ అత్యాధునిక కిట్లను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి గురువారం మదనపల్లె జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు వెన్నుదన్నుగా నిలిచిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో గంజాయి సేవించిన వారిని గుర్తించడం సవాలుగా ఉండేదని, అయితే ఈ 'బయో-చెక్' కిట్ల ద్వారా యూరిన్(మూత్ర) నమూనాలను సేకరించి కేవలం 2 నుండి 5 నిమిషాల వ్యవధిలోనే ఫలితాలను తెలుసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని ఈ కిట్లు ప్రాథమికంగా, శాస్త్రీయంగా నిర్ధారిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి హాజరైన ఫార్మసీ మెడికల్ ఆఫీసర్ వి. వేమారెడ్డి కిట్ల వినియోగంపై అధికారులకు అవగాహన కల్పించారు. కిట్‌లోని యూరిన్ శాంపిల్ వేసిన తర్వాత రెండు లైన్లు (సి లైన్ ం టీ లైన్) కనిపిస్తే రిజల్ట్ నెగిటివ్ అని, కేవలం ఒకే లైన్ (సి లైన్) కనిపిస్తే పాజిటివ్ అని నిర్ధారిస్తారు. వీటిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లలో, ఈగల్ సెల్స్ తనిఖీల్లో, విద్యాసంస్థలు, డీ-అడిక్షన్ క్యాంపులలో విస్తృతంగా ఉపయోగించనున్నారు. జిల్లాలో జరుగుతున్న "డ్రగ్స్ వద్దు బ్రో"వంటి అవగాహన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

గంజాయి విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై డయల్ 100/112, ఈగల్ సెల్ 1972కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిపై, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి, రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, మదనపల్లి డిఎస్పీ బి.పావని, పలువురు సీఐలు, ఎస్ఐలు, ఈగల్ టీమ్ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాంకుమార్

పురాతన భారతీయ వైద్య విధానం ఆయుర్వేదం

వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయుర్వేదంపై అవగాహన .. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ రాంకుమార్..

పామిడి (తెలుగోడు), మే 14 :

వేల సంవత్సరం నాటి పురాతన భారతీయ వైద్య విధానం ఆయుర్వేదం అని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ రాంకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని గ్రంథాలయం నందు గురువారం జరిగిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ రాంకుమార్ ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ రాంకుమార్ ఆయుర్వేదం వ్యాధికి చికిత్స మాత్రమే కాకుండా ఆహారం యోగా మూలికలు జీవనశైలి మార్పుల ద్వార శరీరం మనసు ఆత్మను సమతుల్యంగా ఉంచుతూ వ్యాధులను నివారించడంపై దృష్టి పెడుతుందని తెలిపారు. వ్యాయామం చేయటం ద్వార సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని తెలియజేస్తూ ఆహార వ్యవహారాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. దీర్ఘకాలిక రోగాలను సైతం ఆయుర్వేద వైద్యం మటుమాయం చేస్తుందని అందువల్ల ప్రతిఒక్కరూ ఆయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ మరింత సమాచారం కోసం కమ్యూనిటీ హెల్త్ సెంటరులోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాలను సంప్రదించాలని కోరారు.

పోలీసులు అరెస్ట్ చేసిన మక్కా బీటర్లు. స్వాధీనం చేసుకున్న నగదు

మట్కా స్థావరంపై పోలీసుల దాడి

ఐదుగురి అరెస్ట్.. రూ. 25 వేలు నగదు స్వాధీనం. .

గుత్తి (తెలుగోడు), మే 14 :

గుత్తి పట్టణంలో మట్కా స్థావరంపై సి.ఐ రామారావు ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. మట్కా నిర్వాహకులను పోలీసులు పట్టుకొన్నారు. గుత్తి టౌన్ పరిధిలోని అమృత టాకీస్ వెనుక వైపు ఉన్న ఎస్సీ కాలనీలో బహిరంగంగా మట్కా నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన గుత్తి సీఐ రామారావు సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని పురుషోత్తం ఇంటి వద్ద మట్కా రాస్తున్న ఐదుగురిని పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పురుషోత్తం మస్తానమ్మ, సునీత,నాగేశ్వరి , చౌడమ్మ తదితర నిందితుల వద్ద నుండి రూ. 25,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. మట్కా చిట్టీలు , ఇతర సామగ్రిని సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేశారు. పట్టణంలో ఎవరైనా మట్కా జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ రామారావు కోరారు.

చిన్నారిని ఎత్తుకెళ్లే పయత్నం

వ్యక్తిని చెట్టుకు కట్టేసిన గ్రామస్తులు.. మార్నేపల్లిలో ఘటన.. సి.ఐ రామారావు ..

గుత్తి (తెలుగోడు), మే 14 :

చిన్నారికి ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసిన వ్యక్తిని స్థానికులు పట్టుకుని చెట్టుకు కట్టేసిన సంఘటన ఇది. గుత్తి మండలం మార్నేపల్లి గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకున్న ఈ సంఘటనపై గుత్తి పోలీస్ ఇన్స్పెక్టర్ రామారావు పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు. మార్నేపల్లి గ్రామానికి చెందిన గొల్ల నారాయణస్వామి కుమారుడు హేమతేజ(2) ఇంటి వద్ద ఆడుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకోవడానికి ప్రయత్నించారు. దీనిని గమనించిన బాబు తల్లి లలిత వెంటనే అప్రమత్తమై బాబును లాక్కోగా, ఆవ్యక్తి తిరిగి బాబు కోసం ఆమెతో పెనుగులాడారు. ఈ సమాచారం అందుకున్న గ్రామస్థులు సదరు వ్యక్తిని పట్టుకుని చెట్టుకు కట్టేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో సదరు వ్యక్తి మానసిక స్థితి సరిగా లేదని తేలింది. అతను గత రెండు రోజులుగా మార్నేపల్లి క్రాస్, పెట్రోల్ బంక్ పరిసరాల్లో తిరుగుతున్నట్లు స్థానికులు, ఉపాధి హామీ కూలీలు గుర్తించారు. సదరు వ్యక్తి మతిస్థిమితం లేకపోవడం వల్లే రోడ్డు పక్కన ఉన్న బాబును ఎత్తుకున్నాడని, అంతేకానీ కిడ్నాప్ చేసే ఉద్దేశ్యం లేదని ప్రాథమిక విచారణలో తేలింది. ఒకవేళ కిడ్నాపర్ అయితే బాబు తండ్రి వచ్చే లోపు అక్కడి నుండి పారిపోయేవాడని, కానీ అతను అక్కడే తిరుగుతూ ఉన్నాడని పోలీసులు తెలిపారు. అ వ్యక్తి తన పేరు సుశాంత్ బర్నర్ (మోతిహార్, బంగ్లా) అని మాత్రమే చెబుతున్నాడని, అంతకు మించి వివరాలు వెల్లడించే స్థితిలో లేడని పేర్కొన్నారు. అతనిపై ఇంతవరకు ఎలాంటి నేరానికి సంబంధించిన రికార్డులు లేవని పోలీసులు తెలిపారు. మార్నేపల్లిలో ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నం జరగలేదని ప్రజలు ఎవరు భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని సీఐ వెల్లడించారు.

మారినేపల్లిలో అనుమానితుని చెట్టుకు కట్టేసిన గ్రామస్తులు

సమావేశంలో మాట్లాడుతున్న యాడికి సిఐ శ్రీనివాసులు, అనంతపురం మహిళా స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు

మహిళలకు రక్షణ కవచం "శక్తి" యాప్

బాల్య వివాహాలు పెను ప్రమాదం.. మహిళలకు అవగాహన సదస్సు.. యాడికి సీఐ శ్రీనివాసులు.. అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశులు ..

యాడికి (తెలుగోడు), మే 14 :

మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన "శక్తి" యాప్ రక్షణ కవచంలా పనిచేస్తుందని యాడికి సీఐ శ్రీనివాసులు, అనంతపురం మహిళ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి సూచనల మేరకు గురువారం యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన మహిళలు, బాల బాలికల భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాడికి సిఐ శ్రీనివాసులు. అనంతపురం మహిళ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వరులు. ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి. వెలుగు ఏపీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా యువతులు అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ను వినియోగించుకోవడం ద్వారా తక్షణ పోలీసుల సహాయం పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై సిఐలు శ్రీనివాసులు. వెంకటేశ్వరులు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వేధింపులు సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. "శక్తి" యాప్ లో ఎస్ ఓ ఎస్ ఉండటంతో ఒక బటన్ నొక్కగానే పోలీసులకు సమాచారం చేరుతుందని ఆయన అన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని భద్రత పొందాలని సిఐలు సూచించారు. ముఖ్యంగా హై స్కూల్ జూనియర్ కాలేజ్ చదువుతున్న యువతులు పల్లెల్లో నివసిస్తున్న యువతులు అపరిచితులతో సోషల్ మీడియాలో అతి జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులను సంప్రదించాలని సిఐ శ్రీనివాసులు సూచించారు. మహిళల రక్షణ కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని భద్రతపై ఎలాంటి భయం అవసరం లేదని యాడికి సిఐ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

సైబర్ నేరగాళ్ల విషయంలో అప్రమత్తత అవసరం..

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు ముఖ్యంగా గ్రామీణ మహిళలు యువతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

ముఖ్యంగా మొబైల్ ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులు ఓటీపీలు బ్యాంకు వివరాలు ఎవరికి చెప్పరాదని, సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో మోసం చేస్తారని, సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, నకిలీ వెబ్ సైట్ల ద్వారా డబ్బులు దోచుకుంటున్నారని ఆయన హెచ్చరించారు. బ్యాంకు అధికారులు, పోలీసులమంటూ ఫోన్ చేసే వ్యక్తులను నమ్మరాదని ఏలాంటి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత సమాచారాలను ఇతరులతో పంచుకోవద్దని ఆయన హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోయినట్లయితే వెంటనే1930 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అప్రమత్తంతోనే మోసాలను నివారించవచ్చని సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ ఆడబిడ్డల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న వేధింపులు సైబర్ నేరాల నేపథ్యంలో ఆడపిల్లలకు చిన్నప్పటినుండే వారిలో ధైర్యం ఆత్మవిశ్వాసం పెంపొందించాలని ఆమె సూచించారు. పిల్లల ప్రవర్తన స్నేహితుల వర్గం మొబైల్ ఫోను వినియోగంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు, గృహ హింస వంటి సంఘటనలు చూసినా, అలాగే తెలిసినా, నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు, సహాయక వ్యవస్థలను అందుబాటులో ఉంచిందన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలన చేస్తాం. మహిళ రక్షణకు శక్తి యాప్ అమలుపరసం అధికారులు మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి. వెలుగు ఏపీఎం చంద్రశేఖర్. ఏఎస్ఐ వెంకటేశులు. కానిస్టేబుళ్లు, డాక్రా, మహిళలు లీడర్లు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ అగర్వాడి సూపర్వైజర్ విజయ కుమారి. సమావేశానికి హాజరైన మహిళలు

గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

గుత్తి (తెలుగోడు), మే 14 :

పట్టణంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషను గురువారం అనంతపురం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎస్.కె.డి.వి.ప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. రామమోహన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు నేర రికార్డులను పరిశీలించారు. గ్రేవ్ క్రైమ్ కేసులు , నాన్-గ్రేవ్ క్రైమ్ కేసులలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల స్థితిగతులను సమీక్షించి, వాహనాల డిస్పోజల్, ఎన్‌బీడబ్ల్యూ కేసులు, ఎన్‌డీపీఎస్ కేసులపై సమగ్రంగా పరిశీలించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన కేసుల్లో తక్షణమే సీసీ నంబర్లు పొందాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఎన్‌డీపీఎస్ కేసులలో ఇన్వెంటరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత కేసుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు.

నాటుసారా, మద్యం ధ్వంసం..

8 కేసుల్లో స్వాధీనం చేసిన 81.56 లీటర్ల నాటు సారా, 2 కేసుల్లో 128 (90 ఎంఎల్) కర్ణాటక రాష్ట్రానికి చెందిన టెట్రా ప్యాక్స్, 27 డీపీఎల్ కేసుల్లో 54.18 లీటర్ల ఐఎంఎల్ మద్యం ధ్వంసం చేశారు. తనిఖీలో గుత్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే.ఉమాదేవి, సబ్-ఇన్స్పెక్టర్లు పి. గోపాల్, యం అస్లాం బేగ్, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

గుత్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేస్తున్న సిబ్బంది

సీఈఓ విజయలక్ష్మిని కలిసిన పుల్లయ్య

నూతన సీఈవో విజయలక్ష్మిని కలిసిన పుల్లయ్య

యాడికి (తెలుగోడు), మే 14 :

అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మినిఅనంతపురం డివిజినల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యుడు పెద్ద పుల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

రైలు నుండి కిందపడి మృతి చెందిన సునీల్

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

యాడికి (తెలుగోడు), మే 14 :

యాడికి మండలంలోని రాయలచెరువు-వేములపాడు గ్రామాల మధ్య గురువారం విషాదం చోటుచేసుకుంది. రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి సునీల్ మరణించినట్లు జిఆర్పీ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. స్థానికుల సమాచారంతో రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యాడికి ఆరోగ్య కేంద్రంలో ఫీవర్ సర్వే చేస్తున్న దృశ్యం

యాడికి మండల కేందంలో ఫీవర్ సర్వే తనిఖీ

యాడికి (తెలుగోడు), మే 14 :

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం యాడికి నాలుగో సచివాలయంలో ఫీవర్ సర్వే చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడేడ్రైడే గురించి వివరించారు. మురికి కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రంగా పెట్టుకోవాలని అవగాహన కల్పించారు. ఎన్ సి డి ఫోర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. 14-15 సంవత్సరాల వయసు ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయడం ద్వారా గర్భాశ ముఖద్వార క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, నాలుగో సచివాలయం విజయలక్ష్మి ఆశా కార్యకర్తలు మరియమ్మ, సారమ్మ, సరోజమ్మ, మల్లేశ్వరి, పాల్గొన్నారు.

యాడికి ఆరోగ్య కేంద్రంలో ఫీవర్ సర్వే చేస్తున్న దృశ్యం

ప్రెసిడెంట్ బంగారు బాల.. సెక్రెటరీ గంగవరం పవర్ కుమార్ ..

యాడికి (తెలుగోడు), మే 14 :

యాడికి మండల కేంద్రంలోని అమ్మవారిశాల కళ్యాణ మండపంలో గురువారం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది.

ఆర్యవైశ్య సంఘం సభ్యుల ప్రమాణ స్వీకారం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడిపత్రి మార్కెట్ యాడ్ చైర్పర్సన్ భూమా నాగరాగిణి హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ (బలరామయ్య) బంగారు బాల, సెక్రెటరీ (గంగవరం పవర్ కుమార్) ఆదిత్య పవన్, ట్రెజరర్ భూపాలం సత్యనారాయణ, యువజన సంఘం ప్రెసిడెంట్ జిఎస్టి రవి కేదార్ ,ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రెసిడెంట్ లావణ్య, గౌరవ అధ్యక్షురాలు దేవిశెట్టి అనురాధ ప్రమాణ స్వీకారం చేశారు.



అమ్మవారికి పట్టు వస్త్రాలు అందిస్తున్న దృశ్యం

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్గవైశ్య సంఘం నూతల కమిటీ సభ్యులు

నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పాటు అయ్యే కమిటీ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గాదంశెట్టి ఫ్యామిలీ, గంగవరం ఫ్యామిలీ, రవ్వ ఫ్యామిలీ, భూపాల ఫ్యామిలీ, తోమ్మండ్రు ఫ్యామిలీ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, యాడికి పుర ప్రజలు, గ్రామ పెద్దలు, అనంతపురం, తాడిపత్రి, పెద్ద వడుగూరు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానం చేశారు. ముందుగా శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు

మంత్రి నారాలోకేష్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు..

రొళ్ల (తెలుగోడు), మే 14 :
తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ-విద్య-ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి నారా లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా 'పుట్టపర్తి విమానాశ్రయంలో' గురువారం మడకశిర ఎమ్మెల్యే ఉ టీటీడీ బోర్డు సభ్యులు సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎం ఎస్ రాజు ఘన స్వాగతం పలికారు.

షబీర్‌కు నివాళులర్పిస్తున్న వైకాపా కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్

వైసీపీ కార్యకర్త షబీర్‌కు నివాళులు

కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్..

తనకల్లు (తెలుగోడు), మే 14 :
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌కు చెందిన వైసీపీ కార్యకర్త షబీర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా సమన్వయకర్త బిఎస్ మక్బూల్ కొక్కంటి క్రాస్‌లోని షబీర్ స్వగృహంలో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షాబీర్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని, చిన్న వయసులోనే ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమున్నారు. షబీర్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అలాగే కార్యకర్తలకు బిఎస్ మక్బూల్ అండ దండలు ఎప్పటికీ ఉంటాయని కార్యకర్తలే పార్టీకి పునాదులని కొనియాడారు. అనంతరం ఆయన భార్య పిల్లలకు తండ్రికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ పర్యటనలో అపశృతి

కార్యకర్త కాలుపైకి దూసుకెళ్లిన కాన్వాయ్

బత్తలపల్లి (తెలుగోడు), మే 14 :
రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బత్తలపల్లి పర్యటనలో విషాదం చోటు చేసుకుంది. మంత్రికి స్వాగతం పలికే క్రమంలో జరిగిన తోపులాటలో ఒక కార్యకర్త తీవ్రంగా గాయపడ్డారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కాన్వాయ్ వస్తున్న సమయంలో కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు రావడంతో, తంబాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నాగార్జున పాదంపై నుంచి కారు దూసుకెళ్లింది. వెంటనే స్పందించిన సహచర కార్యకర్తలు బాధితుడిని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో సరైన వైద్యం అందలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక ఇంజెక్షన్ ఇచ్చి వైద్యులు వదిలేశారని, కనీసం ఎవరూ పట్టించుకోలేదని నాగార్జున వాపోయారు. తీవ్రమైన నొప్పితో తాను ఇబ్బంది పడుతున్నట్లు ఆయన తెలిపారు.

గాయపడిన నాగార్జున

మంత్రి నారాలోకేష్‌కు స్వాగతం పలుకుతున్న

మంత్రి నారా లోకేష్‌కు పుట్టపర్తిలో ఘన స్వాగతం

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల ..

రొళ్ల (తెలుగోడు), మే 14 :
తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ-విద్య-ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి మంగళగిరి శాసనసభ్యులు.. యువనేత నారా లోకేష్ కి ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా 'పుట్టపర్తి విమానాశ్రయంలో' గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఘన స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

మండల టిడిపి నాయకులు..

అగళి (తెలుగోడు), మే 14 :
పుట్టపర్తిలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖా మాత్యులు రాజనాథ్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 'రూ. 1 లక్ష కోట్లతో చేపడుతున్న ఏరోస్పేస్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు మడకశిర నియోజకవర్గం, ఆర్.అనంతపురం వద్ద ఏర్పాటు చేయనున్న రెండు "డిఫెన్స్ ఆయుధాల తయారీ పరిశ్రమల శంకుస్థాపన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల టిడిపి నాయకులు కోరారు. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా సిద్ధంగా వున్న బస్సుల ద్వారా వ్యక్తిగత వాహనాల ద్వారా ఈ కార్యక్రమానికి ప్రజలు, నాయకులు,అధికారులు ఉదయం 6 గంటలకు బయలుదేరి 8. గంటలకు పుట్టపర్తికి చేరుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని కూటమి నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అగళి బస్టాండ్‌లో సిద్ధంగా ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సులు

జనగణన సర్వే తనిఖీ

మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ..

రొళ్ల (తెలుగోడు), మే 14 :
మండలంలోని రంగనపల్లి, దొడ్డేరి గ్రామాల్లో జరుగుతున్న జనగణన లోని రెండవదశ అయిన ఇళ్లు,ఇతర నివాస భవనాలను గణించే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వం తో నిర్వహించాలని సంబంధిత అధికారులకు మండల విద్యాశాఖధికారి శ్రీధర్ సూచించారు.ఆయా బ్లాక్ లలో జరుగుతున్న జనగణన ప్రక్రియ లో మండల విద్యాశాఖ అధికారి స్వయంగా పాల్గొని వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే స్వీయ నమోదు లో ఇచ్చిన వివరాలను జాగ్రత్తగా గమనించి నమోదు చేయాలని, 20 వ తేదీ లోపు 100 శాతం గణన ప్రక్రియ పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

సర్వే వివరాలు వివరిస్తున్న ఎంఇఓ శ్రీధర్

సర్వేను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

ఘనంగా జనహృదయనేత మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు

భారీ కేకు కట్ చేసి పంచిన నాయకులు..

బెళుగుప్ప (తెలుగోడు), మే 14 :
జనహృదయనేత, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన బెళుగుప్ప లో గురువారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం మండల కేంద్రమైన బెళుగుప్ప నాయకులతోపాటు వివిధ గ్రామాల నుంచి నాయకులు కార్యకర్తలు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి "జై పయ్యావుల కేశవ్, పయ్యావుల కేశవ్ నాయకత్వం వర్ధిల్లాలి " అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో ఒకవైపు ఆర్థిక శాఖ మంత్రిగా, అపర చాణిక్యుడిగా ప్రభుత్వాన్ని భుజాలపై మోస్తూనే ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగా ముందుండి నడిపిస్తున్నాడని, అందులో భాగంగా బెళుగుప్ప మండలంలో వివిధ గ్రామాలలో కోట్లాది రూపాయలతో తారు రోడ్లు,సీసీ రోడ్ల నిర్మాణాల తో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. తొందరలోనే బూదిగుమ్మ బ్రిడ్జి నిర్మాణం, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సన్నాహకాలు జరుగుతున్నాయన్నారు. అటువంటి నాయకుడు పయ్యావుల కేశవ్ నాయకత్వంలో కార్యకర్తలుగా పనిచేయడం ఎంతో అదృష్టం అన్నారు. అందరి ఆశీస్సులతో మరో వందేళ్లు పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం భారీ కేకు ను కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ వెంకటాద్రి పల్లి సునీల్, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల చైర్ పర్సన్ లు కంచిరాముడు, నారాయణస్వామి,జిల్లా నాయకులు అంకంపల్లి తమ్మినేని పవన్, విరుపాపల్లి రాధాకృష్ణ, ఆవులెన్న తాజా మాజీ సర్పంచ్ రామ్మోహన్, యర్రేగౌడ్, తగ్గుపర్తి జయప్ప, అంకంపల్లి నరేంద్ర చౌదరి, నక్కలపల్లి వెంకట్రామిరెడ్డి, పురుషోత్తం చౌదరి, శశిభూషణ్, శివ శంకరప్ప, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గుండ్లపల్లి దేవప్ప, త్రివేది నాయుడు,బాలాజీ, ప్రశాంత్,యన్. తిప్పేస్వామి,రామసాగరం రాము, ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్న టీడిపి నాయకులు కార్యకర్తలు

బెళుగుప్పలో మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

ఎంపీపీ పెద్దన్నకు కేకు తినిపిస్తున్న టీడీపీ నాయకులు మల్లికార్జున.
టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జునకు కేకు తినిపిస్తున్న బెళుగుప్ప పిఎసిఎస్ చైర్ పర్సన్ కంచిరాముడు

తగ్గుపర్తిలో ఒక నెల- ఒక గ్రామం గ్రామసభ

తహసీల్దార్ అనిల్ కుమార్..

బెళుగుప్ప (తెలుగోడు), మే 14 :
బెళుగుప్ప మండలం తగ్గుపర్తి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాల మేరకు "ఒక నెల ఒక గ్రామం " గ్రామసభను తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సభ యందు ప్రజలకు మీ యొక్క భూముల సమస్య మరియు ఇతర సమస్యలు ఉన్నచో అధికారులకు తెలియజేయాలన్నారు. గత గ్రామసభలో రీ సర్వే పూర్తి అయిన భూములకు సంబంధించిన రైతు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు అనిల్ కుమార్, ఆర్ ఐ నగేష్,గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బోర్ పనిచేయడం లేదని తహసిల్దార్ అనిల్ కుమార్ దృష్టికి తీసుకువచ్చిన కాలనీవాసులు. గృహ గణనను తనిఖీ చేస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్

గ్రామ సభలో మాట్లాడుతున్న తహసిల్దార్ అనిల్ కుమార్

జనగణనలో పాల్గొన్న ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు

ప్రతి ఇల్లు జనగణన..

ఎంఈఓ-2 చంద్రశేఖర్ నాయుడు..

అగళి (తెలుగోడు), మే 14 :
మండలంలోని ఇనగలూరు గ్రామంలో జరుగుతున్న జనగణనకు సంబంధించి ప్రతి ఒక్క ఇళ్లు,ఇతర నివాస భవనాల ను గణించే ప్రక్రియను ఎంఈఓ -2 చంద్రశేఖర్ నాయుడు స్వయంగా పరిశీలించారు. నలుగురు ఎన్యుమనేటర్లతో 632 కుటుంబాల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా మండల సంబంధిత అధికారులు తహసిల్దార్ సుబ్బారావు ఎంపీడీవో గంగాధర్ ఓకే రోజు 632 కుటుంబాల జనాభా లెక్కల జాబితా పూర్తిచేసిన బృందం దస్తగిరి విజయ్ శైలశ్రీ కృష్ణమూర్తి లను అభినందించారు.మిగిలిన గ్రామాల్లో జరుగుతున్న జనగణన ప్రక్రియ లో కూడ మండల విద్యాశాఖ అధికారి స్వయంగా పాల్గొని వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే స్వీయ నమోదు లో ఇచ్చిన వివరాలను జాగ్రత్తగా గమనించి నమోదు చేయాలని,20 వ తేదీ లోపు వంద శాతం గణన ప్రక్రియ పూర్తిచేసి రికార్డులను సమర్పించాలని తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనకు తరలిరండి

మండల కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప..
సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప..
జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్..
క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు ..

గుడిబండ (తెలుగోడు), మే 14 :
జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శుక్రవారం జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనకి తరలి రావాలని తెలుగుదేశం పార్టీ మండల. కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. పుట్టపర్తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా లక్ష కోట్ల రూపాయల వ్యయంతో శ్రీ సత్య సాయి జిల్లాలో అడుగుపెడుతున్న ఏరోస్పేస్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం, వర్చువల్ ద్వారా మడకశిర మండలం ఆర్ అనంతపురం వద్ద ఏర్పాటు చేయనున్న రెండు డిఫెన్స్ ఆయుధాల తయారీ పరిశ్రమలకు శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

కదిరి (తెలుగోడు), మే 14 :
తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ-విద్య-ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి మంగళగిరి శాసనసభ్యులు.. యువనేత నారా లోకేష్ కి ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా 'పుట్టపర్తి విమానాశ్రయంలో' గురువారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఘన స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి..
మండల పార్టీ అధ్యక్షుడు జికె ఈరన్న..
సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి..
ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ..

రొళ్ల (తెలుగోడు), మే 14 :
పుట్టపర్తిలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖామాత్యులు రాజనాథ్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 'రూ. 1 లక్ష కోట్లతో చేపట్టనున్న ఏరోస్పేస్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు మడకశిర నియోజకవర్గం ఆర్.అనంతపురం వద్ద ఏర్పాటు చేయనున్న రెండు "డిఫెన్స్ ఆయుధాల తయారీ పరిశ్రమలకు శంకుస్థాపన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, తెలిపారు. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా బస్సుల ద్వారా వ్యక్తిగత వాహనాల ద్వారా ఈ కార్యక్రమానికి హాజరువుతున్న ప్రజలు, నాయకులు, అధికారులు ఉదయం 6 గంటలకు బయలుదేరి 8 గంటలకు పుట్టపర్తికి చేరుకోవాలన్నారు. ఎం.ఎస్. రాజు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలోని కూటమి నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు నాయకులు కార్యకర్తలు

మహానాడు విజయవంతం అందరి లక్ష్యం

ప్రజా సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం..
కోవూరుకు సిఎం రిలీఫండ్ కింద రూ. 9 కోట్లు మంజూరు..
తలమంచిలో విలేజ్ హెల్త్ సెంటర్ ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ..
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 14 :

ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీ అందించిన తలమంచి ప్రజల రుణం తీర్చుకోలేనిదని, నాయకులు సమిష్టిగా గ్రామంలో అభివృద్ధి చేసుకోవాలసుకోవాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం తలమంచి గ్రామంలో అభివృద్ధి కి సంబంధించి గురువారం సాయంత్రం నిర్వహించిన పలు శంకుస్థాపన ,ప్రారంభోత్సవ కార్యక్రమాలలో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ 25 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో పాటు రూ.30 లక్షలతో మంజూరైన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి భూమి పూజ చేశారు. వీటితో పాటు నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిధుల నుండి రూ.20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్లకు, నుడా నిధులు రూ. 15 లక్షలతో మంజూరైన సీ సీ డ్రైన్లుకు,శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన 23 నెలల్లో తలమంచి లో కోటి 15 లక్షలతో అభివృద్ధి పనులు చేకున్నామన్నారు. సిఎం చంద్రబాబు ,యువనేత నారా లోకేష్,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల సహకారంతో మండల పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ కు 10 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.గ్రామంలో యువతకు ఉద్యోగ , ఉపాధి కోసం ఆ ప్రాంతంలో నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించడంజరుగుతుందన్నారు.గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని సిఎం చంద్రబాబు నాయిడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నారన్నారు . తమకుటుంబం ప్రజా సేవ కోసం రాజకీయాలకు వచ్చామన్నారు. రాజకీయాలు చేయడానికి రాలేదన్నారు..ప్రజా సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేసుకుందామన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబుకోవూరుకు సిఎం రిలీఫండు ద్వారా రూ. 9 కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పరితపిస్తామని తెలిపారు. తలమంచిలో విలేజ్ హెల్త్ సెంటర్ ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కొడవలూరు మండలంలో తెలుగు దేశం పార్టీ ప్రతి ష్టాత్మకంగా నిర్వహించబోతున్న మహానాడు కార్యక్రమం విజయవంతానికి అందరు కలసి కట్టుగా రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారిని నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు , నాయకులు జొన్నా శివకుమార్,శేఖర్ రెడ్డి ,కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దేశానికి రక్షణ కవచంలా రాయలసీమ ప్రాజెక్టులు

నేడు *రక్షణ మంత్రితో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు..*

అమరావతి, మే 14:

రాయలసీమ రతనాల సీమ. ఇది చరిత్ర. ఉద్యాన సీమ. ఇది వర్తమానం. రక్షణ సీమ. ఇది భవిష్యత్. ఇరిగేషన్, హార్టికల్చర్, స్పేస్, డ్రోన్, సోలార్, విండ్ ఎనర్జీ వంటి రంగాల్లో దూసుకెళు న్న రాయలసీమ డెవలప్మెంట్ జర్నీలో మరో కీలక రంగం జత కానుంది. ఇకపై రాయలసీమ దేశ రక్షణ రంగంలోనూ తన ముద్రను వేయబోతోంది. ప్రత్యేకతను చాటుకోనుంది. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ూవీజూూ) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ–డీఆర్డీఓ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నాయి. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు.

రూ.15,803 కోట్లతో, 650 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి 5వ జనరేషన్‌స్టెల్త్ మల్టీ–రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్ట్. ఇందులో స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అత్యాధునిక ఏవియానిక్స్ వంటి హంగులతో యుద్ధ విమానాలను అభివృద్ధి చేయనున్నారు. యుద్ధ విమానాలను పుట్టపర్తిలోనే అభివృద్ధి చేయడంతోపాటు టెస్టింగ్ కూడా చేపట్టేలా ప్రాజెక్టును రూపొందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. అలాగే ఈ ప్రధాన ప్రాజెక్టుకు అనుబంధంగా వచ్చే ఇతర యూనిట్ల ద్వారా రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 400 ఎకరాలు కేటాయించింది. వీటితో పాటు కర్నూలు జిల్లాలో నిర్మిస్తోన్న 'డ్రోన్ సిటీ' ద్వారా భారతదేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఎఎంసిఎ ప్రాజెక్టుతో పాటు డిఫెన్స్ రంగానికి చెందిన 4 ప్రాజెక్టులు, 8 డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనుంది

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

జంగాల కండ్రికలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

30 అంకణాల స్థలం విరాళం..
మాజీ సర్పంచ్ గంగపట్నం సునీల్..

సంగం (తెలుగోడు), ఏప్రిల్ 14 :

సంగం మండలం జంగాల కండ్రిక గ్రామంలో నూతన ప్రభుత్వ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ మాజీ సర్పంచ్ గంగపట్నం సునీల్ తన ఉదారతను చాటుకున్నారు. తమ తల్లిదండ్రులు, మాజీ జెడ్పీటీసీ, పడమటిపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు గంగపట్నం చంద్రశేఖరయ్య.లీలావతమ్మల పేరు మీద భవన నిర్మాణం కోసం 30 అంకణాల స్థలాన్ని ఆయన విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు,పంచాయతీరాజ్ శాఖ అధికారులు,గ్రామ ప్రజలు కలిసి భూమి పూజ నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం భవన నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ రామయ్య పాల్గొని పనుల నాణ్యత మరియు గడువుపై సూచనలు చేశారు.జంగాల కండ్రిక గ్రామస్తుల చిరకాల కోరికైన పంచాయతీ భవన నిర్మాణానికి 28 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సునీల్ మరియు స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి చూపుతున్న చొరవ అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చిన గంగపట్నం సునీల్ కుటుంబ సభ్యులను అభినందించారు.

మంత్రాలయంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దళిత క్రైస్తవులు

రాజ్యాధికారంతోనే బహుజనుల సమస్యలకు పరిష్కారం

మంత్రాలయంలో భారీ ర్యాలీ.. బీఎస్పీ నేతలు..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 14 :

బీఎస్పీ ఆధ్వర్యంలో మంత్రాలయంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఓల్డ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన "దళిత క్రైస్తవుల రాజకీయ చైతన్య సభ" విజయవంతం ముగిసింది. జిల్లా నలుమూలల నుంచి వేలాదిమంది దళిత క్రైస్తవులు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన బీఎస్పీ నాయకులు పి బాలస్వామి మరియు మంచాల లక్ష్మీనారాయణ మహాపురుషులకు నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత క్రైస్తవులు తమ రాజకీయ హక్కులపై చైతన్యం పెంపొందించుకోవాలని, రాజ్యాధికారం ద్వారానే బహుజనుల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ చైతన్య సభను కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా, బీఎస్పీ, ఎంసీపీసీ, బీఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమంలా నిర్వహించారు. అట్టడుగు వర్గాలు రాజకీయంగా ఎదిగినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమరేష్ మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితులపై వివక్ష, అంటరానితనం తొలగిపోదని, అందువల్ల దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే 1950 అధ్యక్ష ఉత్తర్వులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు మాట్లాడుతూ ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకుని కుటుంబ స్థాయిలోనే దాని విలువలను ఆచరిస్తే

సభలో మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ

సమాజంలో అన్యాయాలకు తావుండదని అన్నారు. రాబోయే రోజుల్లో దళిత క్రైస్తవుల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఉమ్మడి పోరాటాలు కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గడ్డం నాగేంద్ర, వైపీ నాగరాజు, హుసేని, విముక్తి పీఓడబ్ల్యూ సుజ్ఞానమ్మ, హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ చంద్రకళ, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, క్రైస్తవ సంఘాల నాయకులు ప్రకాశం, ఆనంద్ బాబు, శాంతరాజు, జైపాల్, చిదానంద, ఇజ్రాయిల్, యోహాను, ఇవాంజెలిస్ట్ పీఎం శేఖర్, బీఎస్పీ జిల్లా నాయకులు అరుణ్ కుమార్, బొగ్గుల వనమన్న, బోయ రవికుమార్, రామలింగయ్య, సుంకన్న, సలీం భాష, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్, ఫయాజ్ బాషా, అబ్రహం, యాకోబు, సుధా, మండల, గ్రామ స్థాయి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు గుదిపి సామేలు, బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమరేష్

పెద్దకడబూరు - ఆదోని రోడ్డును తవ్వేస్తున్నారు..

నిర్మాణం ఎప్పుడో.. ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 14 :

పెద్దకడబూరు – ఆదోని రోడ్డును సంబంధిత కాంట్రాక్టర్ ప్రొక్లైన్ తో తవ్వేస్తున్నారు... నిర్మాణం ఎప్పుడు చేపడతారని టీడీపీ ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు ప్రశ్నించారు. గురువారం చిన్నకడబూరు గ్రామ శివారుల్లోని తవ్వేసిన ఆదోని రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని – పెద్దకడబూరు ప్రధాన రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ గత నెల రోజుల నుంచి బైచిగేరి అడ్డు రోడ్డు నుండి పెద్దకడబూరు రోడ్డును ప్రొక్లైన్ ద్వారా తవ్వేస్తూ ఇప్పుడు చిన్నకడబూరు వరకు వచ్చారన్నారు. దీంతో పెద్దకడబూరు, చిన్నకడబూరు, రంగాపురం గ్రామాల ప్రజలు ఈ రహదారిలో ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెద్దకడబూరు – ఆదోని ప్రధాన రహదారిపై ప్రయాణం ఇక్కడి ప్రజలకు నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దకడబూరు, చిన్నకడబూరు, రంగాపురం గ్రామాల ప్రజలు ఆదోని పట్టణానికి వెళ్లేందుకు వేరే రహదారులను వెతుక్కొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన

తవ్వేసిన పెద్దకడబూరు – ఆదోని ప్రధాన రోడ్డు దుస్థితిని తెలుపుతున్న ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు

వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రహదారిని తవ్వేసిన కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి పెద్దకడబూరు – ఆదోని తారురోడ్డు పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి

డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న..

కోసిగి (తెలుగోడు), మే 14 :

క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీ లు గానే కొనసాగించాలని, మార్చి 24 న క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా కోల్పోతారని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని డా. బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. గురువారం కోసిగి మండల పరిధిలో చిన్న భూంపల్లి గ్రామంలో జరిగిన మండల పాస్టర్ల సమావేశంలో పాల్గొని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మతం మారే మత స్వేచ్ఛ దళితులకు లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. దళితులకు మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని 1955 లో నియమించిన బీసీ కమిషన్,1979 లో మండల కమిషన్, 1980 మైనార్టీ కమిషన్, 2007 జస్టిస్ రంగనాథ మిశ్రా కమిషన్ లు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినప్పటికీ వాటిని బుట్ట దాఖలు చేయడం ఎంతవరకు సమంజసమ న్నారు. అగ్రకులాలు, ఎస్టీలు మతం మార్చుకుంటే వారి కులాలు మారడం లేదని కేవలం ఎస్సీ 59 ఉపకులాలు మతం మార్చుకుంటే క్రైస్తవులుగా పరిగణించడం ఇది దళితుల పట్ల చూపుతున్న వివక్షతగా భావిస్తున్నామన్నారు.1956 లో సిక్కు మతంలో ఉన్న దళితులను, 1990 లో బౌద్ధమతంలో ఉన్న దళితులను ఎస్సీలుగానే కొనసాగించినప్పుడు క్రైస్తవ, ఇస్లాం మతాలలో ఉన్న దళితులు ఏ పాపం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మారిన అగ్రకుల పేదలకు ఈడబ్ల్యూఎస్, ఈ.బి.సి. ద్వారా 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పుడు ఎస్సీ రిజర్వేషన్లను ఎస్సీలు అనుభవించుకుంటే

మాట్లాడుతున్న అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరి కోట ఆదెన్న

తప్పేముందన్నారు. దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించి రాజ్యాంగ బెంచ్ కు పంపించాలని కోరారు. పాస్టర్ చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు అసెంబ్లీ తీర్మానం చేసి ఎస్సీ హోదా కొనసాగించేలా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. మంత్రాలయం నియోజకవర్గం పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో కోసిగి పట్టణం నందు త్వరలో పెద్ద ఎత్తున దళిత క్రైస్తవుల శాంతి ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డా.ఏ. రాజరత్నం, యస్. సుమిత్ర, బి.రాజు,యేహెజ్కేల్, మోజేష్, ఆదాము, సుందర రాజు, శాంతిరాజు, .రాజేష్ , మంత్రాలయం కెవిపిఎస్ నాయకులు అనిల్, నందవరం మండల నాయకులు మాచాపురం మాల గంగన్న తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

అమరావతి, మే 14:

ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉదయం 8:15 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 9:45 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 10:15 గంటలకు శంకుస్థాపన కార్యక్రమ వేదిక వద్దకు చేరుకుంటారు. ఉదయం 10:15 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ూవీజూూ ప్రాజెక్టుకు శంకుస్థాపనతో పాటు వివిధ డిఫెన్స్, డ్రోన్ ప్రాజెక్టులకు భూమి పూజను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 2:20 గంటలకు తిరిగి అమరావతి చేరుకుంటారు.

గోబెల్స్‌లా తప్పుడు ప్రచారం చేయడంలో జగన్ సిద్ధహస్తుడు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు..

అమరావతి, మే 14 :

ఆక్వా రైతుల సమస్యలపై నిజాలను పక్కనపెట్టి ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం, రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయడం, గోబెల్స్ లా తప్పుడు ప్రచారం చేయడం ఎమ్మెల్యే జగన్‌కు అలవాటుగా మారిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు మాట్లాడాలని, కానీ రాజకీయ లాభాల కోసం అబద్ధాలను ప్రచారం చేస్తూ రైతులను మానసిక ఆందోళనకు గురిచేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ఆక్వా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని, ఫీడ్ కంపెనీలతో కుమ్మక్కై రైతులను నష్టపరుస్తోందని జగన్ చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలు వస్తే పరిష్కారం చూపడం నాయకుడి బాధ్యత. కానీ ప్రజల్లో భయం పుట్టించి, రాష్ట్రంపై ప్రపంచవ్యాప్తంగా తప్పుడు సంకేతాలు పంపించడం జగన్ రాజకీయ విధానంగా మారిపోయింది. రైతుల పేరుతో రాజకీయ నాటకాలు ఆడటం మానేసి, ముందు తన పాలనలో ఆక్వా రంగాన్ని ఎలా నష్టపరిచారో ప్రజలకు సమాధానం చెప్పాలి అని మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్ అయ్యారు. పచ్చకామెర్లు ఉన్నవాడికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుంది అన్నట్టుగా జగన్ ఇప్పటికీ అదే అవినీతి మైండ్‌సెట్‌తో మాట్లాడుతున్నారు. గతంలో వైసీపీ పాలనలో ఫీడ్ తయారీ సంస్థల దగ్గర మీ ప్రభుత్వం ఎంత కమీషన్లు తీసుకున్నారో అలానే ఈ ప్రభుత్వం కూడా తీసుకుని ఉంటుందన్న భ్రమలో జగన్ ఉన్నారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఆక్వా ఫీడ్ ధరల పెంపు విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని మంత్రి స్పష్టం చేశారు. మత్స్యశాఖ కమిషనర్ ద్వారా వెంటనే నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోందని తెలుసుకున్న ఫీడ్ కంపెనీలు వెనక్కి తగ్గుతూ ధరల పెంపును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేశాయి. రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇవన్నీ కనిపించకుండా రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలి అని అన్నారు. శుక్రవారం ూూూూ చట్టంపై కీలక సమావేశం నిర్వహించి, ఫీడ్ తయారీ సంస్థలు, రైతులు, అధికారులతో చర్చించి చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

జగన్ పాలనలో ఆక్వా రంగం తీవ్రంగా దెబ్బతిన్నదని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు, డీజిల్ ధరలు, రవాణా వ్యయాలు, ఫీడ్ ధరలు పెరిగి రైతులు అప్పుల పాలయ్యారు. ఎన్నో కుటుంబాలు నష్టాలతో కుదేలయ్యాయి. చెరువులు మూతపడ్డాయి. ఎగుమతులు దెబ్బతిన్నాయి. ఫిషరీస్ శాఖను నిర్వీర్యం చేసింది మీ ప్రభుత్వమే అని విమర్శించారు. 1.50 రూపాయలకు యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి '10 ఎకరాల పరిమితి', 'జోన్–నాన్ జోన్' వంటి నిబంధనలను పెట్టి ఏ రైతుని కూడా రైతులను ఇబ్బందులకు గురిచేశారు. మీ పాలనలో ఆక్వా రైతుల జీవితాలు బుగ్గిపాలు అయ్యాయన్నారు.

న్యాయం చేయండి

విఆర్వో నుంచి నగదు ఇప్పించండి..
బాధితులు ఆవేదన..

సంగం (తెలుగోడు), ఏప్రిల్ 14 :

సంగం మండలంలోని పెరమణ గ్రామానికి చెందిన వీఆర్వో ఉరుకుంటపాడు మండలంలో పనిచేసే సమయమున చిన్న సన్న కారు రైతాంగం వద్ద నుండి ప్రభుత్వ భూమి ఇస్తానని లక్షలాది రూపాయల దండుకున్నారని ఉద్యోగంలో సస్పెండ్ అయినప్పటికీ తమకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని బెదిరిస్తున్నాడని బాధితులు మాల్యాద్రి, శ్రీనివాసులు, వెంకటేశు వాపోయారు. పెరమణ గ్రామానికి చెందిన వీఆర్వో క్రమశిక్షణ చర్య కింద సస్పెండ్ అయిన విషయం పాఠకులకు ఇదేతమే. సంగం రెవెన్యూ అధికారిగా గతంలో పనిచేసిన సోమలానాయక్ బదిలీ కావడం ఆ సమయవం విఆర్వో సస్పెండ్ అవ్వడంతో తమకు న్యాయం జరగలేదన్నారు. చేజర్ల మండలంలో కూడా ప్రభుత్వ భూమి బినామీ పేర్ల మీద పాసుబుక్కులు తీసుకున్నారని తెలిపారు. ఇలాంటి విఆర్ఓపై క్రమశిక్షణ చర్య కాకుండా గతంలో పనిచేసిన మండలాలలో విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు బాధితులు తెలిపారు. రాజకీయ నాయకులు పలుకుబడి ఉన్న వీఆర్వో తమను బెదిరిస్తున్నారని బాధితులంతా ఆవేదన వ్యక్తపరిచారు. తమ వద్ద తీసుకున్న డబ్బు ఇప్పించాలని కోరారు.

కురుప్పు విడుదలకు ముందే ఇబ్బందులు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

మైసా కోసం రష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో
అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

కేడీ ట్రైలర్ విడుదల



ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక రష్మిక మందన్న కూడా వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో షాహిద్ కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తుండగా, తెలుగులో 'మైసా' చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వరుస అవకాశాలు అందుకుంటూ ఆమె కెరీర్ దూసుకెళ్తోంది.

పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷-లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రెరె రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'పెద్ది' ఇప్పటికే రికార్డుల వేట మొదలుపెట్టినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోల ప్రీ-సేల్స్‌కు భారీ స్పందన లభిస్తోందని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయనుండగా.. జూన్ 3 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.